

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 29 మార్చి 2024 పేజీలు : 04


# పరదాల సీఎంను సాగనంపడానికి సిద్ధం

- ❖ బాబాయ్‌ను హత్య చేసి గత ఎన్నికల్లో లబ్ధి
- ❖ జగన్‌కు ఓటు వేయవద్దని సొంత చెల్లెలే తెలుపుతున్నారు
- ❖ వైఎస్ సునీతమ్మకు అండగా ఉంటాం
- ❖ ముస్లిం మైనార్టీలకు అండగా నిలబడేది టిడిపినే
- ❖ ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ అయినా విడుదల చేశారా..
- ❖ రాష్ట్రంలో రైతు రాజ్యం రాబోతోంది
- ❖ అన్ని వర్గాల ప్రజలు జగన్ బాధితులే..
- ❖ జగన్‌పై నిప్పులు చెరిగిన టిడిపి అధినేత చంద్రబాబు



రోడ్‌షోలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



ప్రజా గళం సభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు







బాబుకు స్వాగతం పలుకుతున్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట,ఇఫ్తార్ విందులో పాల్గొన్న చంద్రబాబునాయుడు, ఇఫ్తార్ విందుకు హాజరైన ముస్లిం మైనార్టీ నాయకులు

**కదిరి, మార్చి 28 ప్రభాతవార్త**

ఐదేళ్లుగా తాడేపల్లి ప్యాలెస్‌లో సేద తీరిన పరదాల సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మరోసారి మోసం చేయడానికి ప్రజల్లోకి వస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు చేపట్టిన ప్రజాగళం కార్యక్రమం గురువారం కదిరి పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు హాజరయ్యారు. పట్టణం మొత్తం పసుపు మయంగా మారింది. సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హెలీ క్యాప్టర్ ద్వారా చేరుకున్న చంద్రబాబుకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, హిందూపురం టిడిపి ఎంపి అభ్యర్థి బికె.పార్థసారధిలు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి చంద్రబాబు రోడ్‌షో నిర్వహించారు. అనంతరం పూలే విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ.. సైకో జగన్‌మోహన్‌రెడ్డి అంతులేని నిర్లక్ష్యం వహించడం వల్ల రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ఒక చేత్తో సంక్షేమం ఇచ్చి మరో చేత్తో లాగేసుకుంటున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఎన్డీఏలో చేరామని, టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని పరదాల సీఎం జగన్‌ను సాగనంపడానికే మూడు పార్టీలు కలిశాయన్నారు. సొంత బాబాయ్ వైఎస్.వివేకానందరెడ్డిని హత్యచేసి గత ఎన్నికల్లో లబ్ది పొందారని ఆరోపించారు. సొంత చెల్లెళ్లు వైఎస్.సునితమ్మకు న్యాయం చేయలేని వ్యక్తి ప్రజలకు ఏం చేస్తారో ఆలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేయవద్దని వైఎస్.సునితమ్మ ప్రజలకు చేతులు జోడించి వేడుకుంటోందని ఆమెపై కూడా పేటియం బ్యాచ్ అనవసరమైన రాద్ధాంతం చేస్తూ సోషల్ మీడియాలో వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వైఎస్ సునితమ్మకు తెలుగుదేశం పార్టీ అండగాఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ముస్లిం మైనార్టీ సోదరులకు హామీ ఇస్తున్నా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని వైకాపా ప్రభుత్వంలో మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరి పోయాయన్నారు. వీరి అరచకాలు భరించలేక నంద్యాలలో సలాం కుటుంబం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీలను ఆదుకున్నది టిడిపినేనని, ఏ పార్టీ చేయని విధంగా వారికి అన్ని రంగాల్లో తోడ్పాటు అందించామని గుర్తు చేశారు. ఇమామ్, మౌజాంలకు జీతాలు ఇచ్చిన ఘనత తమకే దక్కుతుందని, వైకాపా అడ్డమైన నిబంధనలతో దుల్హాన్ పథకాన్ని నీరు గార్చారని ఆరోపించారు. కదిరి నియోజకవర్గంలో మైనార్టీల కోసం ఉర్దు స్కూళ్లను నిర్మిస్తామని గత ప్రభుత్వ హయాంలో అమలు అయిన సంక్షేమ పథకాలు రంజాన్‌తోఫా,దుల్హాన్, విదేశీ విద్యాదీవెన, మైనార్టీ కార్పోరేషన్ రుణాలు తదితర పథకాలను అమలు చేసే బాధ్యత తమదే నన్నారు. కరువు జిల్లా అయిన అనంతపురంలో కారులు పండించే కియాను తీసుకొచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందని, కియా ద్వారా 50వేల ఉద్యోగాలను కల్పించామన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాప్తాడులో జాతీయ పరిశ్రమను తరిమేశారన్నారు. ఉద్యోగాలు కల్పించకపోగా అధికార పార్టీ నాయకుల వికృత చేష్టలకు ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలు పారించిన ఘనత టిడిపిదేనని, స్వర్గీయ నందమూరి తారక రామారావు మానస పుత్రిక హంద్రీనీవాను పూర్తి చేసి నియోజకవర్గంలోని చెర్లోపల్లి జలాశయానికి నీరు తెచ్చామని తద్వారా చెరువులకు నీరు నింపామన్నారు. వైకాపా మాత్రం మిగిలిన చెరువులకు చుక్క నీరు అందించిన దాఖలాలు లేవన్నారు. కదిరి నుంచి రాయచోటుకు వెళ్లే రోడ్డు అద్వానంగా ఉందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నా వైకాపాలో మాత్రం చలనం లేదన్నారు. టిడిపిపార్టీ అధికారం చేపట్టిన తర్వాత రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంత బిడ్డగా చెప్పుకునే సైకో జగన్ 102 ప్రాజెక్టులను రద్దు చేశాడని, రాయలసీమ బిడ్డగా తాను ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేశానన్నారు. కదిరికి అభివృద్ధి చేయకపోగా కదిరిలో గొడ్డలిని కొనుగోలు చేశారని ఎద్దేవా చేశారు. బూటకపు మాటలు చెప్పే సైకో జగన్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, మరోసారి మోసం చేయడానికి మేమంతా సిద్ధం కార్యక్రమంతో బస్సు యాత్ర చేపడుతున్నారని ఈ యాత్రలో ప్రజలు రాకపోవడంతో వైకాపా నాయకులు కంగు తింటున్నారన్నారు. కరువు జిల్లా అయిన అనంతకు 90 శాతం సబ్సిడితో డ్రిప్ ఇరిగేషన్‌పరికరాలను అందజేశామని, వైసీపీ వచ్చిన తర్వాత ఆ పథకాన్ని రద్దు చేశారన్నారు. రైతు రాజ్యం త్వరలో రాబోతోందని, రైతన్నలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ప్రతియేటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రగల్బాలు పలికిన జగన్ ఎందుకు ఆ హామీని విస్మరించారో తెలపాల్సిన బాధ్యత ఉందన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క డిఎస్సీ నోటిఫికేషన్ అయినా విడుదల చేశారా అని ప్రశ్నించారు. టిడిపి అధికారం చేపట్టిన తర్వాత మెగ ఆడిఎస్సీని విడుదల చేస్తామని ఈ సందర్భంగా నిరుద్యోగుకలు చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు జగన్‌మోహన్‌రెడ్డి బాధజతులేనని త్వరలో ప్రజలందరూ కలిసి సాగనంపడానికి సిద్దంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

**ఇఫ్తారు విందులో పాల్గొన్న చంద్రబాబు :**

కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ముస్లిం మైనార్టీల కోసం నిర్వహించిన ఇఫ్తారు విందులో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు చంద్రబాబునాయుడు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కఠోర దీక్షతో మైనార్టీలు ఉపవాసం ఉంటున్నారని, అల్లాహ్ ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

**తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు :**

కదిరిలో వైకాపాకు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఐదు మంది కౌన్సిలర్లు, వైకాపా పట్టణ మాజీ అధ్యక్షులు, ముఖ్యమైన నాయకులు టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో పార్టీలోకి చేరారు. చేరిన వారికి చంద్రబాబునాయుడు కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. కూటమి అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు అహ్మద్ అలీ, జనసేన నాయకులు భైరవ ప్రసాద్, బిజెపి నాయకులు మాజీ ఎంఎల్‌ఏ ఎం.ఎస్.పార్థసారధి, వంశీక్రిష్ణ, వేణుగోపాల్‌రెడ్డి, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువతకు 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

- తొలి సంతకం మెగా డిఎస్సీ మీదే - బిసిలకు 50 ఏళ్లకే పెన్షన్, రక్షణ చట్టం
- జగన్ కట్టుకథలు నమ్మడానికి జనం సిద్ధంగా లేరు
- రాప్తాడు ప్రజాగళం సభలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు



మాట్లాడుతున్న నారా చంద్రబాబునాయుడు



కార్యక్రమానికి హాజరైన టిడిపి నేతలు



దివ్యాంగునితో మాట్లాడుతున్న నారా చంద్రబాబునాయుడు

**రాప్తాడు, మార్చి 28 ప్రభాతవార్త**

ఎన్నికల యుద్దానికి సై అంటూ రాప్తాడు రంకేస్తోంది. తెలుగు తమ్ముళ్ల పౌరుషానికి ప్రజలు మద్దతుతోడైంది. పోట్ల గిత్తల్లా తమ్ముళ్లు దూసుకు పోతున్నారు ఇది పసుపు ఎండా పౌరుషం. ఇది తెలుగుదేశం పార్టీ మీకు ఇచ్చిన ధైర్యం. పరిటాల రవీంద్ర నేర్పించిన పో రాటం, ప్రజల కోసం తాను నమ్మిన సిద్దాంతం కోసం తన ప్రాణాన్ని ఇచ్చిన పరిటాల రవీంద్రను స్మరించుకుందాం అని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం రాప్తాడు నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ఇంక 46 రోజులే ఉంది కాబట్టి మీరంతా రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత మీ భుజస్కం దాల మీద పెట్టుకోవాలన్నారు. ప్రజాగళం ఎక్కడ చూసినా సూపర్‌డూపర్ హిట్, జగన్ రెడ్డి మనసంతా సిద్దం సభలు ప్లాఫ్ షోలు అయ్యాయన్నారు. రాప్తాడులో జగన్ ఎండలో పెడితే ఇంత మంది వస్తారా..? డబ్బులు, మద్యం, ఇచ్చినా జగన్ సభలకు వైసీపీ కార్యకర్తలు రావడం లేదన్నారు. ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమన్నారు. అందుకే మూడు పార్టీలు కలసి బరిలోకి వచ్చా మన్నారు. రాష్ట్రం కోసం 5 కో ట్ల మంది ప్రజల భవిష్యత్ కోసం కలిశా మన్నారు. దెబ్బతిన్న రైతాంగం కోసం, మీ బిడ్డల ఉద్యోగాల కోసం, మహిళల రక్షణ కోసం, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం కలిశామ న్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం కోసం మాకు మద్దతు ఇ వ్వాలని కోరుతున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం కోసం ప్రతి ఒక్కరు మీ ముందుకు రావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మొన్నటి వరకు బెదిరించారు, కేసులు పెట్టారు. ఇప్పుడు ఎన్నికల కమిషన్ వచ్చింది ఎ వ్వరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. మీ ప్రాణానికి నా ప్రాణం అడ్డు, జగన్ ఇంటికి వెళ్లాలి ఈ రాష్ట్రం బాగుపడాలి. 5 ఏళ్లలో ఆడబిడ్డలు ఏం కోల్పోయారో ఆలోచి ంచుకోవాలి, ఒక అహంకారి విధ్వంసంతో రాష్ట్రాన్ని లూటీ చేసి పేదలను నిరుపేదలుగా మార్చిన దుర్మార్గుడిని అంతంచూడాలి. జగన్‌రెడ్డి ఒక సైకో అయితే ఇక్కడ కూడా ఒక పిల్ల సైకో తయారయ్యాడు. ఫ్యాన్‌కు ఓటేసిన వాళ్లు నేడు ఫ్యాన్‌కి ఉరేసుకోవాల్సిన పరిస్థితికి దిగజార్చారు. కరెంట్ ప్రతి ఇంట్లో ఉంద,ఇ కరెంట్‌చార్జీలు తగ్గిస్తానని జగన్‌రెడ్డి ఎన్నికల ముందు చెప్పారు. నాడు 500 బిల్లు నేడు 1000 పెరిగింది. అంటే 12 నెలలకు 6వేలు, 5 ఏళ్లలో రూ.30వేలు నష్టపోయారన్నారు. 5 ఏళ్ల టిడిపి పాలనలో కరెంట్ చార్జీలు పెరగలేదని గుర్తు చేశారు. కానీ నేడు పెరిగాయన్నారు. ఇదే సమర్థుడికి అసమర్థుడికి ఉన్న తేడా ఇప్పటికీ 9 సార్లు కరెంట్ బాధుడు పెంచారన్నారు. రైతు మోటార్లకు మీటర్లు బిగించి రైతు మెడలకు ఉరితాడు వేసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి రాబోయే రోజుల్లో రైతులకు మంచి రోజులు వస్తాయన్నారు. అవసరమైతే మీ పొలంలోనే కరెంటు తయారు చేసుకుని మీకు కొంత వాడుకొని మిగిలితే కొంత ప్రభుత్వానికి ఇచ్చే పరిస్థితికి తీసుకొస్తామన్నారు. రోజంతా కష్టపడిన రాత్రికి ఒక పెగ్ వేసుకొని శారీరక అలసట తీసుకొని మళ్లీ మరుసటిరోజు పనికి వెళతారు. మీ బలహీనతే జగన్‌రెడ్డి బలం. అందుకే ధరలు పెంచితే తాగుడు మానేత్తరని కొత్త నిర్వచనం చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. క్వార్టర్ రూ.60 బాటిల్ ఇప్పుడు 200 అయ్యింది. ఒక బాటిల్ మీద రూ.140 కొట్టేసే జలగ జగన్‌రెడ్డి, నాశిరకం మద్యం కిక్ ఇవ్వ లేదని మరో బాటిల్ తీసుకుంటారు. అంటే రోజుకు రూ.400 మద్యం తాగుతారు. అంటే జలగల రక్తాన్ని పీల్చినట్లు జగన్‌రెడ్డి మీ డబ్బులు లాగేస్తున్నారు. ఈ డబ్బులన్ని తాడేపల్లి ప్యాలెస్‌కి పోతున్నాయి. నెలలో 15 రోజులకు గాను ఒక క్వార్టర్ బాటిల్ చొప్పున తాగితే మీ మీద ఏడాదికి 18 వేలు, రెండు బాటిల్స్ అయితే 36వేలు పడుతుద న్నారు. ఈ పని వలన ఇ ంట్లో మగ వాళ్లు డబ్బులు ఇవ్వడం లేదు. మద్య పాన నిషేదం చేస్తేనే ఓటు అడుగు తానని జగన్‌రెడ్డి చెప్పాడా లేదా..? కానీ ఇప్పుడు ఎందుకు ఓటు అడుగు తున్నాడని ప్రశ్నించారు. కృష్ణ జలాలు అనంతపురానికి రావాలని కృసి చేశాం. 2014లో జీడిపల్లి, చెర్లోపల్లి, మారాలను పూర్తి చేయడంతోపాటు కియా క ఓసం గొల్లపల్లిని పూర్తి చేశామన్నారు. సీపీఎస్ రద్దు చేస్తానని అన్నారు చేయకపోవడమేనా జగన్ రెడ్డి విశ్వసనీయత, ప్రతి ఏటా జాబ్ క ఆ్యలెండర్ ఇస్తానన్నారు ఇవ్వకపోవడ మేనా జగన్‌రెడ్డి విశ్వసనీయత ఏ ఒక్కరికి ఒక్క ఉద్యోగం ఇవ్వకపోవడమేనా జగన్‌రెడ్డి విశ్వసనీయత. మెగా డిఎస్సీ ప్రతి ఏటా ఇస్తానన్నాడు కానీ ఇవ్వకపోవడమే జగన్‌రెడ్డి విశ్వసనీయత, ప్రతి ఏడాది జనవరి 1న జాబ్‌క్యాలెండర్ అన్నారు. ఇచ్చారా లేదా..? కరెంట్‌చార్జీలు పెంచను అన్నాడు పెంచాడా లేదా.. అన్నారు. పోలవరం పూర్తి చేస్తానని చెప్పి గోదావరిలో ముంచారన్నారు. తోపుదుర్తి బ్రదర్స్ కమీషన్లతో దోపిడి చేస్తున్నారన్నారు. రూ.15 కోట్ల కక్కుర్తితో జాకీ ఎగిరి తెలంగాణ అడుగుపెట్టింది. అది వచ్చి ఉంటే వందల మ ంది మహిళలకు ఉద్యోగాలు వచ్చి ఉండేవన్నారు. అదే విధంగా టిడిపి మేనిఫెస్టోని వివరించారు. రాబోయే ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో 410 ఎంపీ సీట్లు, రాష్ట్రంలో 160కిపైగా ఎమ్మెల్యే సీట్లు, 25కి 25 ఎంపీ సీట్లు గెలుస్తామన్నారు. జట్టు కట్టింది కూడా రాష్ట్ర భవిష్యత్‌ను కాపాడాలనే అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి, మీ బిడ్డజీవితాలు బాగుపడాలి. జగన్‌రెడ్డి కట్టుకథలకు మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. మాదిగలకు ఏబిసిడి తెచ్చింది టిడిపినే, జిల్లాల వారీగా క్యాటరైజేషన్‌చేస్తాం. నేను అందరి వాడిని, మా కూటమికి మద్దతు ఇవ్వండని పేర్కొన్నారు.

# ఎన్ని కష్టాలు వచ్చినా పరిటాల కుటుంబం మీ వెంటే

- చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే మా లక్ష్యం - రాప్తాడు ప్రజా గళం సభలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు
- పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించాలని చంద్రబాబు వద్ద విజ్ఞప్తి - టిడిపి విజయపరంపర.. రాప్తాడు నుంచే మ ొదలవుతుందన్న సునీత



మాజీ ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం





మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్, మాజీ మంత్రి పరిటాల సునీత

**రాప్తాడు, మార్చి 28 ప్రభాతవార్త**

మా కుటుంబానికి ఎన్ని కష్టాలు వచ్చినా.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. మా ప్రయాణం తెలుగుదేశం పార్టీతోనేనని మరీ ముఖ్యంగా చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని మాజీ మ ంత్రి పరిటాల సునీత స్పష్టం చేశారు. రాప్తాడులో జరిగిన ప్రజాగళం సభలో ఆమె మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గానికి టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎంతో మేలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా పేరూరు ప్రాజెక్టుకు 804 కోట్ల రూపాయలు విడుదల చేశారని అన్నారు. అయితే వైఎస్‌ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాజెక్టును పూర్తిగా పక్కకు పెట్టేశారన్నారు. కనీసం రైతులకు పరిహ్వారం ఇచ్చిన పాపాన కూడా పోలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి రాప్తాడు వేదికగా నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని అలా చేయకపోతే మీసం తీయించుకుంటానని సవాల్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రకాష్‌రెడ్డి దానికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక రాప్తాడు నియోజకవర్గంలోనే అత్యదికంగా కేసులు పెట్టారని.. అయినప్పటికీ పార్టీ శ్రేణులు ఎక్కడా వెనక్కు తగ్గకుండా పనిచేస్తున్నామని సునీత అన్నారు. ఎమ్మెల్యే ప్రకాస్‌రెడ్డి సోదరుల అవినీతి వలు అభివృద్ధి ఆమడ దూరం పోయిందని విమర్శలు చేశారు. జాకీ పరిశ్రమను బెదిరించడం వలన వారు ఆ పరిశ్రమను హైదరాబాద్ తీసుకెళ్లారని అన్నారు. ర ఆక్రీటు సంస్థ ద్వారా ఇళ్లు నిర్మిస్తామని, సుమారు 200 కోట్ల రూపాయల వరకు అక్రమాలకు పాల్పడి పేదలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. 2019 ఎన్నికలకు ముందు ప్రకాష్‌రెడ్డి తాను చినిగిన బట్టలు వేసుకున్నానని, తన పరిస్థితి బాగాలేదని ఈ సారి ఎన్నికల్లో గెలవకపోతే నా ఫోటోకు దండ వేయాలంటూ సానుభూతి మాటలు మాట్లాడారన్నారు. ఆ ఎన్నికల్లో వైసీపీ నాయకులు కష్టపడి గెలిపిస్తే వారిని దారుణంగా మోసం చేశాడన్నారు. కనీసం వారిని ఇంట్లో అడుగుపెట్టనిచ్చిన పరిస్థితి కూడా లేదన్నారు. వందల కోట్లు సంపాదించుకుని కార్యకర్తలను విస్మరించిన వ్యక్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం వైసీపీ వారే ప్రకాస్‌రెడ్డికి వ్యతిరేకంగా మారారన్నారు. మరోవైపు నియోజకవర్గంలో సమస్యలను అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. తాము ప్రచారానికి వెళ్లిన సమయంలో అనేక సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటిని పరిష్కరించే బాధ్యత కూడా మనపై ఉందన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, తొలగింపు సంక్షేమ పథకాలు అందకుండా చేయడం వంటివి ఉన్నాయన్నారు. పేరూరు, సోమరవాండ్ల పల్లి ప్రాజెక్ట పనులు పూర్తి చేయడంతోపాటు, రైతులకు నేటి దర ప్రకారం పరిహారం ఇవ్వాలని, గంగులకుంట చెరువుకు నీరు అందించడం, జాకీ పరిశ్రమ స్థానంలో ఇతర పరిశ్రమలు నెలకొల్పి స్థానికులకు ఉపాధి కల్పించాలని, అనంతపురం రూరల్ కాలనీలకు తాగునీరు, నడిమి వంక కాల్వ ప్రొటెక్షన్ వాల్ వంటి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటరు గుర్తింపు కార్డులు చూపించాలి

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 28 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలు-2024లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన సమయంలో ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డులను చూపించి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ప్రత్యామ్నాయంగా ఫోటో గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేయవచ్చన్నారు. ఎలక్షన్ కమీషన్ 1993 ఆగస్టు 28వతేదీన ఎలక్టర్ల ఫోటో ఐడెంటిటీ కార్డును ఎలక్టర్లందరికీ జారీ చేయాలని నిర్దేశిస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ ఉత్తర్వుల మేరకు దేశంలోని దాదాపు వంద శాతం ఓటర్లుకు ఎలక్టర్ల ఫోటో గుర్తింపు కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జారీ చేయబడిన ఓటర్లు తమ ఓటు వేసే ముందు తమ గుర్తింపు కోసం పోలింగ్ కేంద్రాల్లో చూపించి ఓటు వేయాలన్నారు. ఓటర్లు ప్రత్యామ్నాయంగా ఫోటో గుర్తింపు పత్రాల్లో ఒకదానిని చూపించి వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు.



**ఏ గుర్తింపు కార్డులు చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చంటే :**

ఆధార్‌కార్డు, జాబ్‌కార్డు, బ్యాంకు, పోస్టాఫీసు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్‌లు, కార్మిక మంత్రిత్వశాఖ పథకం కింద జారీ చేయబడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, భారతీయ పాస్‌పోర్టు, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, పిఎస్‌యులు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ద్వారా ఉద్యోగులకు జారీ చేయబడిన ఫోటోతో కూడిన సేవా గుర్తింపు కార్డులు, ఎంపి, ఎమ్మెల్యే, ఎంఎల్‌సిలు జారీ చేయబడిన అధికారపు గుర్తింపు కార్డులు, వీటిలో ఏదైనా గుర్తింపు కార్డు చూపించి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ కల్పించిన ఈ అవకాశాన్ని ఓటర్లంతా అవగాహన కలిగి వుండి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# రాష్ట్రానికి పట్టిన శని జగన్‌మోహన్‌రెడ్డి

**- ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును మారుస్తాయి - యుద్ధానికి మేము సిద్ధంగా ఉన్నాం - శింగనమల నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేస్తాం - నారా చంద్రబాబునాయుడు**



మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



సమావేశానికి హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు

బుక్కరాయసముద్రం, మార్చి 28 ప్రభాతవార్త

రాష్ట్రానికి పట్టిన శని జగన్‌మోహన్‌రెడ్డి అని 2024లో జరిగే సర్వాత్రిక ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును మార్చుతాయని.. యుద్దాని కి మేము సిద్ధంగా ఉన్నామని, శింగనమల నియోజక వర్గంలో టిడిపి జెండా ఎగురవేస్తాం అని మాజీ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు అన్నారు. గురువారం బుక్కరాయ సముద్రం మం డల కేంద్రంలో ప్రజాగళం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు అనంతపురం పార్లమెంట్ సభ్యులు కాలవ శ్రీ నివాసులు, టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండా రు శ్రావణిశ్రీ, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడు గుకేశవరెడ్డి, ఆలం నరస నాయుడు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామలిం గారెడ్డితోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈసం రధ్భంగా ఆయన మాట్లాడుతూ.. తమప్ర భుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను తెరుస్తామని, విద్యుత్‌చార్జీలు నియంత్రణ చేస్తామని ప్రకటించారు. సీఎం జగన్ ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదన్నారు. సీఎం జగన్‌ను ప్రజలు ఇంటికి పంపడానికి సిద్దంగా ఉన్నాం న్నారు. రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. రాయ లసీమను రతనాల సీమగా మారుస్తా మన్నారు. తెలుగు గంగ, హంద్రీనీవా ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో అవినీతి పాలనకు పెద్ద పీట వేశారు. నీవు బటన్‌లు నొక్కింది ఎంత నీవు బొక్కింది ఎంత సమాధానం చెప్పాలి. పద్మావతి ఎమ్మెల్యేను అడ్డుపెట్టుకుని నియోజ కవర్గంలో ఆలూరు సాంబశివారెడ్డి భూదందాలు, ఇసుక మాఫియా, చివరకు దళిత స్మశానాన్ని కూడా ఆక్రమి ంచుకున్న వ్యక్తి ఆలూరి సాంబశివారెడ్డి అన్నారు. మహిళలకు 10 రూపాయలు ఇచ్చి 100 రూపా యలు దోచుకున్న వ్యక్తి జగన్ అన్నారు. రాష్ట్రంలో కరెంటు బిల్లులతోపాటు పెట్రోల్, డీజిల్ అధికంగా పెంచారు. కల్తీ మద్యంతో బడుగు బలహీన వర్గాల పేద ప్రజల రక్తాన్ని తాగుతున్న వ్యక్తి జగన్. చివరకు చెత్త మీద కూ డా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని మాజీ జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కలసికట్టుగా పనిచేసి టిడిపి విజయానికి కృషిచేయండి

**-మాజిమంత్రి పల్లె రఘునాధ్‌రెడ్డి**



మాట్లాడుతున్న పల్లె రఘునాధ్‌రెడ్డి,



సమావేశంలో పాల్గొన్న నాయకుఉ,కార్యకర్తలు

పుట్టపర్తి టౌన్ మార్చి28ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతిఒక్కరు కలసికట్టుగా పనిచేయాలని మాజిమంత్రి పల్లె రఘునా ధ్‌రెడ్డి పేర్కొ న్నారు.పుట్టపర్తిలోని పల్లె నివాసంలో బుక్కపట్నం మండలంలోని కృష్ణాపురం,మారాల, యాదాలంకపల్లి,కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన మినీ మ్యానిఫెస్టో సూపర్‌సిక్స్ పథకం ప్రజల్లో మంచి ఆధరణ ఉందన్నారు.50 ఏళ్లు నిండిన బిసిలకు ప్రతి నెలా 4వేల రూపాయలు ఫెంక్షన్ ఇస్తామ న్నారు.ఇంట్లో చదివే ప్రతివిద్యార్థి తల్లి ఖాతాలొ అమ్మకు వందనం ఫథకం ద్వారా 15వేలు అందిస్తామన్నారు.ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద ఏటా 1800 మంజూరు చేస్తామన్నారు.ప్రతి ఇంటికి 3గ్యాస్ సిలిండర్‌లు ఉచితం గా అందజేస్తామన్నారు.అర్హులైన రైతులకు ఏడాదికి పంటసాయం క్రింద 20వేలు చొప్పున అందజేస్తామన్నారు.టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపుని చ్చారు.గ్రామస్థాయిలో బూత్‌స్థాయి ఇంచార్జిలు,యునిట్ ఇంచార్జిలు,క్లస్టర్ ఇంచార్జలు ఈ ఎన్నికలలో అత్యంత కీలకంగా పనిచేయాలన్నారు.ప్రత్యర్థి పార్టీ చేసే కుట్రలను,దొంగ ఒట్లను అరికట్టాలని మన కార్యకర్తలు అందుకు సంసిద్దులు కావాలన్నా రు.మన పిల్లల భవిష్యత్ కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవా ల్సిన అవసరం ఎంతైనా వుందన్నా రు.పుట్టపర్తి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరాలంటే పల్లె సంధూరకి ఓటు వేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వినర్ మలిరెడ్డి,గంగాధర్, నారాయణ స్వామి,రెడ్డప్ప,కిష్టప్ప, అంజనేయులు,హరి, నాగరాజు,రవి, అబ్దుల్లా,స్థానిక తెలుగుదేశం పార్టి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**- బడేనాయక్‌తాండా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పల్లె :** మున్సిపాలిటీ పరిధిలోని బడేనయాక్,గోనేనాయక్ తాండాలలో గురవారం మాజిమంత్రి పల్లె రఘునాధ్‌రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్ధంగా ఇంటింటికి వెల్లి టిడిపి కూటమి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిం చారు.ఈ కార్యక్రమంలో టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,అబిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కార్యకర్తలను కాపాడుకొనే శక్తి మెట్టుకు లేదు....కాపు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం, మార్చి 28 ప్రభాతవార్త:

వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డికి కార్యకర్తలను కాపాడుకొనే మనప్పు కానీ, శక్తికానీ రెండు లేదని అలాంటి వ్యక్తిని నమ్మవద్దని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి విమర్శించారు. గురువారం ఆయన ఓ పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ మెట్టు గోవిందరెడ్డి గత ఐదు సంవత్సరాల కాలంలో వైకాపా కార్యకర్తలు మృతి చెందినా ఆ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన పాపాన పోలేదని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలను ఎవరు కాపాడుకుంటారో మారికే మీ మద్దతు ఇవ్వాలని ఆయన తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో మంచి పదవిలో ఉన్న మెట్టు ఏనాడు కార్యకర్తల సమస్యలు పట్టించుకోలేదని గుర్తు చేశారు. కరోనా లాంటి కష్టకాలంలో వైకాపా కార్యకర్తలు ఆరోగ్యాలు బాగలేక అనేక ఇబ్బందులు పడ్డారని, ఆసుపత్రిల్లో కూడా సీట్లు దొరక్క ఇబ్బందులు పడ్డారని కానీ ఏరోజు మెట్టు గోవిందరెడ్డి వారిని పట్టించుకోలేదన్నారు. కార్యక్తల మృతికి కనీసం నివాళులు అర్పించిన పాపాన పోలేదన్నారు. ఇలాంటి వ్యక్తిని నమ్ముకొని ఆయన వెంట తిరిగితే రాబోవు రాజుల్లో మీ మ్మల్ని ఎవరూ చూస్తారో తెలుసుకోవాలన్నారు. నాయకుడంటే కార్యకర్తలను కాపాడుకోవాలని నమ్మినవారిని కాపాడుకొనే శక్తి ఆ నాయకునికి ఉండాలని అలాంటి వ్యక్తిని నమ్ముకొని రకరకాలుగా ఇబ్బందులు పడటం మంచిది కాదన్నారు. మీకు మంచి జరగకపోయినా చెడు జరగకూడదని ఆశిస్తున్నామన్నారు. కావున కార్యకర్తలు ఎక్కడ ఉన్నా కాపు రామచంద్రారెడ్డి మీకు అండగా ఉంటాడని ఏరోజు ఏవసరం వచ్చినా పట్టుదలకు, రోశాలకు పోకూడదని రామచంద్రారెడ్డి మీ అన్న మీ తమ్ముడులాగా మీకు ఎప్పుడు అవసరం ఉన్నా నా వద్దకు రావాలని, ఎప్పుడు ఏ సమస్య ఉన్నా మీకు అండగా ఉండి ధైర్యంగా మీ పనిని చేసి మీమ్మల్ని కాపడుకొనే బాధ్యత తీసుకుంటానని ఆయన మాట ఇచ్చారు. సరైన వారిని నమ్మాలని, అసమర్థులను, చేతకాని వారిని నమ్మకూదని ఆయన హితువు ఫలికారు.

## 'కార్య'కర్త...కర్మ..క్రియ..!

**: కీలకబాధ్యతలు వారికే అప్పగింతఃమనోళ్లే..మంచిగ చూసుకోవాలంటున్న నాయకులు**



కార్యకర్తలతో సమీక్షిస్తున్న సిటింగ్ ఎమ్మెల్యే పెద్దారెడ్డి



క్రియాశీలక కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే జేసీ ఆత్మీయ సమ్మేళనం

తాడిపత్రి,మార్చి28,ప్రభాతవార్తః మొన్నటి వరకు ద్వితీయశ్రేణి నాయకులకు మాత్రమే ప్రాధాన్యతనిస్తూ కార్యకర్తలను పట్టించుకోని అభ్యర్థులకు క్రియాశీలక కార్యకర్తలే పెద్దదిక్కుగా మారారు. ఈ క్రియాశీలక కార్యకర్తలే పోలింగ్ రోజు ఓటర్లను ఎన్నికల బూత్ వరకు తీసుకొనివచ్చి ఓటేయించే బాధ్యత తీసుకునేదని గ్రహించిన నాయకులు వీరితో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. ఎవరికివారు గెలవాలనే పట్టుదలతో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లోని క్రియాశీలక కార్యకర్తలతో సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల నుంచి ద్వితీయశ్రేణి నాయకులు నిర్ణీత ప్రదేశాలకు కార్యకర్తలను తరలించి నోరూరించే వంటకాలతో కట్టి పడేస్తున్నారు.

**ఃగ్రామస్థాయిలో నడిపించేదివ వారే..!**

తటస్థ ఓటర్లను, ఇతర ప్రాంతాల్లో నివశిస్తున్న ఆయా పార్టీల అభిమాన ఓటర్లను, ఓటేయడం పట్ల ఆసక్తిలేని ఓటర్లను పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకొనివచ్చి ఓటు సద్వినియోగం చేయించడంలో క్రియాశీలక కార్యకర్తలే కీలకం. గ్రామస్థాయిలో పోల్ మేనేజ్‌మెంట్‌ను నడిపించేది వారేనని, అన్ని పార్టీలకు వారే ప్రాణవాయువని, ప్రత్యర్థి పార్టీలకు వారే మింగుడుపడని వారని అందరికీ తెలిసిందే. కనుక వారంతా మనవారే..మంచిగా చూసుకోవాలని నాయకులు ద్వితీయ శ్రేణి నాయకులకు సూచిస్తున్నారు. ప్రలోభాలకు గురయ్యే ఓటర్లను, వీధి నాయకులను గుర్తించి వారిని మచ్చిక చేసుకోవడంలో ఈ కార్యకర్తలే క్రియాశీలకంగా వ్యవహరిస్తుంటారు. అయిదేళ్లకోసారి వచ్చే ఎన్నికలప్పుడు తప్ప తమను పట్టించుకునే నాయకులు లేరని గ్రామస్థాయి కార్యకర్తలు తరచూ బాధపడటం, ఎన్నికలప్పుడు నాయకులు వారిపై ఎనలేని ఆప్యాయత ఒలకపోయడం, కార్యకర్తలు అన్నీ మరచిపోయి ఆయా పార్టీల జెండాలను భుజానికెత్తుకోవడం పరిపాటిగా మారుతోంది.

**ఃకర్త..కర్మ..క్రియ**

ఎన్నికల సమాయాల్లో ఆయా రాజకీయ పార్టీలకు కర్త..కర్మ..క్రియ అంతా కార్యకర్తలే. అరవై రోజులు అహర్నిశలు కష్టపడటం..ఆ తర్వాత తమ పనుల కోసం అయిదేళ్లు నాయకుల వెంట పరిగెత్తడం వీరికి రివాజుగా మారింది. పార్టీ కోసం కష్టపడుతున్న గ్రామస్థాయి కార్యకర్తలు, క్రియాశీలక కార్యకర్తలు కోరుకునేది కేవలం తమ నాయకుని వద్ద తమకు ఓ ప్రత్యేకమైన గుర్తింపుతో కూడిన స్థానమేని పలువురు కార్యకర్తలు వాపోతుండటం విదితమే. జెండాను మోసే కార్యకర్తలను భుజానికెత్తుకోకపోయినా ఫరవాలేదు గాని..కింద పడేయకపోతే చాలని మరికొందరు కార్యకర్తలు అభిప్రాయపడుతుంటారు. తమ గెలుపులో క్రియాశీలకంగా పనిచేసి పార్టీ కోసం స్నేహితులను, బంధువులను కూడా దూరం చేసుకుంటున్న కార్యకర్తల త్యాగాలను గుర్తించే నాయకులు కావాలని పలు పార్టీల కార్యకర్తలు కోరుతున్నారు.

## గొప్ప మనసున్న మానవతామూర్తి లలితమ్మ..!

**-శాస్త్రోక్తంగా ఎమ్మెల్సీ మాతృమూర్తి లలితమ్మ వైకుంఠ సమారాధన -తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు**

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త

గొప్ప మనసున్న మానవతామూర్తి లలితమ్మ అని పలువురు స్మరించుకున్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే వై.భీమిరెడ్డి సతీమణి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాతృమూర్తి ఈనెల 11న మరణించిన వై.లలితమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమం గురువారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఆమె స్వగృహంలో కుటుంబ సభ్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా నుండే కాకుండా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కర్యకర్తలు, వై.శివరామిరెడ్డి, యువనేత వై.భీమరెడ్డి అభిమానులు వేల సంఖ్యలో తరలివచ్చి లలితమ్మ చిత్రపటంవద్ద పూలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తనయులు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, టీడీపీ బోర్డు సభ్యులు వై.సీతారామిరెడ్డి, ఎమ్మెల్యేలు వై.వెంకట్రామిరెడ్డి, వై.సాయిప్రసాద్‌రెడ్డి, వై.బాలనాగిరెడ్డి ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. పలువురు మాట్లాడుతూ లలితమ్మ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలతోపాటు పేదల కష్టాలు తెలుసుకొని తీర్చేవారని ఆమె సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండలో తాగునీటి సమస్యపై పాలకులు సమాధానం చెప్పాలి..?!

**- 10 రూపాయలిచ్చి 100 దోచుకొంటున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం - నీటి సమస్య, పెరిగిన నిత్యవసరాల ధరల గూర్చి మహిళలు ఆలోచించాలి - టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతిరోజూ నీటిని సరఫరా చేస్తాం -ఉరవకొండ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ -ఉరవకొండ పాతపేట నుంచి ఇంటింటి ప్రచారం మొదలుపెట్టిన పయ్యావుల**



ఇంటింటి ప్రచారంలో భాగంగా మహిళలలో ఎమ్మెల్యే, టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో తాగునీటి సమస్యపై పాలకులు ప్రజలకు సమాధానం చెప్పాలని తాగునీటి కోసం ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించడం దారుణమని ఉరవకొండ ఎమ్మెల్యే, టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ వాపోయారు. గురువారం సాయంత్రం ఆయన నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని పాతపేటలో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించగా ఘన స్వాగతం లభించింది. తొలుత స్థానిక ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆయన టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 5 సంవత్సరాల క్రితం వరకు ఉరవకొండలో ప్రతిరోజూ నీటి సరఫరా జరిగేదని అయితే నేడు 10 నుండి పక్షం రోజులకు ఒకసారి కూడా గగణమైందన్నారు. అదే పట్టణం, అదే జనాభా, అదే స్కీమ్ నడుస్తుండగా కేవలం పాలకుల నిర్లక్ష్యమే ప్రజలకు శాపంగా మారిందన్నారు. నేడు ప్రతి మహిళ బాధపడుతోందని తాగునీటి కోసం పక్షం రోజులు వేచి చూడాల్సిన దుస్థితిని ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు. టీడీపీ పాలనలో నిర్మించిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, పైప్‌లైన్లు మినహా కొత్తగా ఒక్క మీటరు పైప్‌లైన్ కూడా వేయలేదన్నారు. కొత్త కుళాయిలు వేస్తున్నామని ప్రజలను భ్రమ కల్పించడం తప్ప ఉరవకొండకు అదనంగా ఒక్క నీటి చుక్కను తీసుకురా లేకపోయారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే తీవ్రరూపం దాల్చిన తాగునీటి సమస్య మరో 20 రోజుల్లో మరితం జఠిలం కాబోతోందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్, ఇతర అధికారులకు లేఖలురాసి మార్గాలు సూచించినా పట్టిం చుకో లేదన్నారు. ఉరవకొండ ప్రజలు కట్టిన డబ్బులు వాడుకొంటారుగాని తాగునీటి సమస్య పరిష్కారానికి మాత్రం చొరవ చూపరని విమర్శించారు. మహిళలు ఎప్పుడో ఏడాదికి ఒకసారి పడే అమ్మఒడి, ఆసరా డబ్బులు గురించి కాకుండా తాగునీటి సమస్యతో ప్రతిరోజు పడే ఇబ్బందులను, 6 రెట్లు పెరిగిన కరెం టు బిల్లులు, ఆకాశానికి అంటు తున్న నిత్యవసర వస్తువుల ధరల గూర్చి ఒక్కసారి ఆలోచించాలన్నారు. 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు దోపిడి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభు త్వాన్ని గద్దె దించుదామన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పట్టణంలో ప్రతిరోజూ నీటి సరఫరా చేసే బాధ్యతలను తాను తీసుకు ంటానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త గౌతమ్‌కుమార్, టీడీపీ నాయకులు ప్యారం కేశవానంద, పాల గోవిందు, యేళ్ళ తిమ్మప్ప, సి.భగవాన్, డి.పురుషోత్తం, రేగటి నాగరాజు, వి.సుంకర త్నమ్మ, పి.రాజేష్, కురుబ రమేష్, ఈడిగ వేణుగౌడ్, శంకర్‌నాయక్, శంకర సుదర్శన్, ముద్దలాపురం రాజు, డి.సా ధిక్, బి.రాజశేఖర్, ఎర్రిస్వా మి, చాబాల ఎర్రిస్వామి, కె.ఖలంధర్ ప్యారం భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థికి అభినందనలు - ప్రజలకు క్షమాపణలు

**నాయకుల స్వార్ధంతో అభ్యర్థుల ఎంపిక అస్థవ్యస్తం**

**-- ధర్మవరం జనసేనాని చిలకం మధు**



చిలకం మధుసూధనరెడ్డి

ధర్మవరం టౌన్, మార్చి 28 ప్రభాతవార్త

ధర్మవరం శాసనసభ స్థానానికి ఎన్‌డిఎ అభ్యర్థిగా ఎంపికైన సత్యకుమార్‌కు స్థానిక జనసేన నేత చిలకం మధుసూధనరెడ్డి అభినందనలు తెలిపారు. సత్యకుమార్ తనకు వ్యక్తిగతంగా పరిచయం లేకపోయినా వారి గురించి బాగా తెలుసన్నారు. ఉమ్మడి అభ్యర్థి అయిన సత్యకుమార్‌తో కలసి ధర్మవరం అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. పొత్తుధర్మాన్ని పాటిస్తూ సత్యకుమార్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తామని బరోసా ఇచ్చారు. కాగా పార్టీలో జాతీయ నాయకుని హోదాలో ఉండాల్సిన సత్యకుమార్‌ను ఎంఎల్‌ఎ స్థాయికి తగ్గించిన రాజకీయం ఏమిటో తనకు అర్థంకాలేదన్నారు. బిజెపిలో గట్టిపట్టు ఉన్న ఆయన స్థాయిని తగ్గించేందుకు కొన్ని రాజకీయ శక్తులు కుయుక్తులు పన్నాయేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. స్థానిక నాయకుల స్వార్థంతో అభ్యర్థుల ఎంపిక అస్థవ్యస్తంగా మారిందని ఆయన వాపోయారు. నాయకుల మధ్య సమన్వయం ఉండిఉంటే స్థానికులకే ఎంఎల్‌ఎ అభ్యర్థిత్వం దక్కేదని తెలిపారు. స్థానికుడినైన తనకు ధర్మవరం స్థితిగతులు, సమస్యలు తెలుసునని వాటిని సత్యకుమార్‌కు వివరించి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తామని తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలు, హామీలను నెరవేర్చలేకపోతున్నందుకు ఆయన ప్రజలకు క్షమాపణలు తెలిపారు. పొత్తు ప్రస్తావన లేనప్పుడు తాను ఎంఎల్‌ఎగా పోటీచేసి విజయం సాధించి ప్రజా సేవ చేయాలన్న లక్ష్యం ఉండేదని తెలిపారు. ధర్మవరంలో దౌర్జన్యాలు, కబ్జాలతో పాటు సమస్యలతో కొట్టుమిట్టా డుతున్న సందర్భంలో తాను 'సేవ్ ధర్మవరం' పేరుతో ప్రజలవద్దకు వెళ్ళి వారికి అండగా ఉంటానని బరోసా కల్పించినట్లు తెలిపారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి ఇతోధిక ంగా పాటుపడతానని హామీ కూడా ఇచ్చానన్నారు. అయితే పొత్తులో భాగంగా ధర్మవరం సీటు బిజెపికి కేటాయించడంతో తనకు ఎంఎల్‌ఎ అయ్యే అవకాశం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేకపోతు న్నందుకు ప్రజల వద్దకు వెళ్ళి వారికి క్షమాపణ చెప్పనున్నట్లు తెలిపారు. ప్రజలతో పాటు పార్టీ కార్యకర్తల నుండి ఆలోచనలను తీసుకుని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు వివరిస్తానని తెలిపారు. పవన్ కళ్యాణ్ సూచనల మేరకు తన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. తనకు అన్నివిధాలా గుర్తింపునిచ్చిన జనసేన పార్టీ తీసుకున్న నిర్ణయం తనకు శిరోధార్యమన్నారు.

## అత్యవసర సేవలు అందించే 33 శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ - డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి



మాట్లాడుతున్న డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి, డిపిఒ ప్రభాకర్



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, మార్చి 28 ప్రభాతవార్త

భారత ఎన్నికల కమీషన్ వారు ప్రస్తుతం జరగబోవు సాధారణ ఎన్నికల్లో అత్యవసర శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలరని డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అత్యవసర సేవలు అందించే 33 శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడంపై అవగాహన కల్పించడంలో భాగంగా ఆయా శాఖల హెచ్‌ఒడిలతో డిపిఒ మరియు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ప్రభాకర్‌రావుతో కలిసి డిఆర్‌ఒ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో అత్యవసర సేవలు అందించే 33 శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తూ ఎన్నికల సంఘం నోటిఫై చేసిందని ఎన్నికల తేదీన ఎవరైతే అత్యవసర సేవల ఉద్యోగులు డ్యూటీలో వున్నారో వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయుటకు అవకాశం కల్పించారన్నారు. ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు నోడల్ అధికారులను ఏర్పాటు చేయాలన్నారు.

పోస్టల్ బ్యాలెట్ విషయమై ఆయా శాఖల పరిధిలో ఉద్యోగులకు అవగాహన కల్పించాలన్నారు. 1. మెట్రో, 2.రైల్వే రవాణా ప్రయాణీకులకు మరియు సరుకు రవాణా సేవలు, 3, పోలింగ్ రోజు కార్యకలాపాలను కవర్ చేయడానికి కమీషన్ ఆమోదంతో అధికార లేఖలు జారీ చేయబడిన మీడియా వ్యక్తులు, 4, విద్యుత్‌శాఖ, 5. బిఎస్ఎన్ఎల్, 6.పోస్టల్, టెలిగ్రామ్, 7. దూర దర్శన్, 8.ఆల్ ఇండియా రేడియో, 9.రాష్ట్ర మిల్క్ యూనియన్ మరియు మిల్క్ కో ఆపరేటివ్ సొసైటీలు, 10.ఆరోగ్యశాఖ, 11.ఫుడ్ కార్పోరేషన్ డిపార్ట్‌మెంట్, 12. విమాన యానం, 13.రోడ్డు రవాణా సంస్థ, 14. అగ్నిమా పక సేవలు, 15.ట్రాఫిక్ పోలీసు, 16. అంబులెన్స్ సేవలు, 17.షిప్పింగ్, 18.ఫైర్ ఫోర్స్, 19.జైలు, 20. ఎక్సైజ్, 21.వాటర్ అథారిటీ, 22.ట్రెజరీ సర్వీస్, 23.అటవీ, 24.సమాచార మరియు ప్రజా సంబధాలశాఖ, 25.పోలీసు, 26.పౌరరక్షణ మరియు హోంగార్డులు, 27.ఆహార పౌరసరఫరాలు మరియు వినియోగ దారుల వ్యవహారాలు, 28.శక్తి, 29, ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, 30.ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, 31.పిడబ్ల్యుడి శాఖ, 32.నేషనల్ ఇన్ఫర్మేషన్స్ సెంటర్స్, 33.విపత్తు నిర్వహణ శాఖలకు నోటిఫై చేయుచూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఆయా శాఖల హెచ్‌ఒడిలు పాల్గొన్నారు.

## మొగుడికి రక్తదాహం.. ఆమెకు ధన దాహం

**- రాప్తాడు నియోజకవర్గంలో ప్రశాంతత కావాలి.. పరిటాల కుటుంబం కావాలా..? ఆలోచించండి**

**- నన్ను గెలిపిస్తే రామగిరి,కనగానపల్లి మండలాల్లో ఆరువేల ఉద్యోగాలు కల్పిస్తాం - రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తిప్రకాష్‌రెడ్డి**

కనగానపల్లి, మార్చి 28 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఎనినకల ప్రచారంలో భాగంగా రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గ్రామాల్లో ఓ టర్లను వైసీపీ పార్టీ ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతోగెలిపించాలని ఓటర్లను కోరారు. మొగుడికి రక్తదాహం అయితే భార్య పరిటాల సునీతకు ధనదాహనం ఉంది. రాప్తాడు నియోజకవర్గంలో ప్రశాంతత కావాలా.. పరిటాల కుటుంబా కావాలా..? ఆలోచించాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలం కేయన్ పాళ్యం,శివపురం కొట్టాల, శివపురం, మద్దెలచెరువు, మద్దెల చెరువు తండా,వేపకుంట, భానుకోట, కొండపల్లి, గుంతపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆ రోజుల్లో నియోకవర్గంలోని గ్రామాలలో మొగుడు బయటకు పోతే ఇంటికి వస్తాడా రాడా.. అనే నమ్మకం లేని పరిస్థితి. ఈ రో జు ఏ సమయంలోనైనా భర్త ఇంటికి వస్తాడనే నమ్మకం మహిళల్లో ఉంది. అప్పట్లో వారికి దెబ్బకు చాలామంది ఊర్లు, జిల్లాలు వదిలారు. వందలాది మ ంది మ హిళలు వితంతువులుగా మారారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నియోజకవర్గం ప్రశాంతంగా ఉంది ఎక్కడా చిన్న గొ డవకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నన్ను గెలిపిస్తేరామగిరి, కనగానపల్లి మండలాల్లో ఆరు వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఎ న్నికల్లో మీరందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపిగా బోయ శాంతమ్మ, ఎమ్మెల్యేగా నన్ను గెలపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గంగుల భానుమతి, గంగుల సుధీర్‌రెడ్డి, మండల కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, జడ్పిటిసి మారుతి, సర్పంచులు దాసిరెడ్డి, నామాల నారాయణరెడ్డి, ఎంపిటిసిలు పూజారి చిన్న చెరువన్న, కృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు వేపకుంట సోమయ్య, వైసీపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే వైసీపీ లక్ష్యం

**- ఎమ్మెల్యే అనంత - ఘనంగా వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

అనంతపురం సిటీ, మార్చి 28 ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని ఆ దిశగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ జెండాను ఆవిష్కరించి దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ సిపిలోనే కార్మికులను కలిగి ఉందని, కార్మికుల సంక్షేమం, అభివృద్ధికై 58 నెలల పాలనలోనే అనేక కార్యక్రమాలను చేపట్టామని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కార్మికులంతా వైసీపీకి ఓ టు వేసేలా పని చేద్దామని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్‌వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ, రాష్ట్ర రజకాభివృద్ధి చైర్మన్ మీసాల రంగన్న, ట్రేడ్ యూనియన్‌రాష్ట్ర కార్యదర్శి కెవి.రమణ, వైసీపీ బిసి సెల్ రీజనల్ అధ్యక్షులు బిసి.రమేష్‌గౌడ్, జిల్లా వక్ఫ్ బోర్డ్‌చైర్మన్ రిజ్వాన్, అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, శ్రీదేవి, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, మహిళా విభాగం నగరాధ్యక్షురాలు కృష్ణవేణి,మహళా నేతలు రాధయాదవ్, శోభా, భారతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సమక్షంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి షాక్ ఇచ్చిన వైసీపీ నాయకులు

### - వైసీపీని వీడిన పార్టీ సీనియర్ నాయకులు - చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన ఆత్మకూరు మండల నాయకులు - ప్రకాష్‌రెడ్డి తీరుతో విసిగిపోయి పార్టీని వీడినట్లు తెలిపిన నాయకులు

రాప్తాడు, మార్చి 28 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి చంద్రబాబు సమక్షంలో సొంత మండల నాయకులు షాక్ ఇచ్చారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా రాప్తాడుకు వచ్చిన చంద్రబాబు సమక్షంలో వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయ కులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వైసీపీ నాయకులు ఆవుల మాధవరెడ్డి, ఎస్.శివారెడ్డి, సి.భూసిరెడ్డి, ఎ.శ్రీరామ్‌రెడ్డి, ఏ.పోతిరెడ్డి, జి.వెంకటరామిరెడ్డి తదితరులు పరిటాల సునీత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ చంద్రబాబు స్వయం గా కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. గత 40 సంవత్సరాలుగా వీరంతా కాంగ్రెస్, వైసీపీలలో ఉన్నారన్నారు. అయితే ఎమ్మెల్యే ప్రకాస్రెడ్డి తీరుతో విసిగిపోయి తాము తెలుగుదేశం పార్టీలో చేరినట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీలో తమలాంటి వారికి గౌరవం ఉంటుందని వారు అభి ప్రాయపడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబు కూడా వారికి హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని మీకు సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా రాప్తాడులో తెలుగుదేశం పార్టీని గెలిపి స్తామని వారు అన్నారు. పార్టీలోకి వచ్చిన నాయకులకు పలువురు సీనియర్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.



పార్టీలోకి చేరుతున్న వారికి కండువా లు కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న దృశ్యం

## సిండికేట్‌నగర్‌లో టిడిపి నుంచి వైసిపిలోకి పలు కుటుంబాలు చేరిక

### పార్టీ కండువాకప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం రూరల్, మార్చి 28 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలోని టిడిపికి చెందిన 18 కుటుంబాలు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ యాదవ్ మండల,స్థానిక సర్పంచ్ అంజినేయులు యాదవ్, నాయకుల ఆధ్వర్యంలో వైసిపిలోకి చేశారు. పార్టీలోకి చేరిన వారికి మండల,స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి నుంచి వైసిపిలోకి చేరిన కుటుంబాలు వడ్డే ఆనంద్,కొండపల్లి చాకలి శ్రీరాములు,బోయ నరేష్,బోయ రమేష్,బోయ సిద్దా,బోయ రామలింగ,బోయ వంశీ,వెంకటేష్‌ఆచారి, దూదేకుల సుభహాన్, మంజునాథ్,కుమ్మర దేవా,సాయి,రవితేజ,వడ్డే తిమ్మన్న, కుమ్మర నాగరాజు,వడ్డే రంగాప్రసాద్, ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లా డుతూ ఈ ఎన్నికలల్లో గెలుపే లక్ష్యంగా పెట్టుకుని ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపుకు కష్టపడి పని చేసి మండల ంలోను, ఆదే విధంగా రాచానపల్లి పంచాయితీలో వైసిపికి అత్యధిక మెజార్టీ తీసుకరావాలన్నారు.ఈ ఎన్ని కలలో మళ్ళీ వైసిపి అధికా రంలో రావడం ఖచ్చితంగా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం బండి పవన్‌కుమార్, భానుకోట శివ, ఈశ్వర య్య,లాల్ స్వామి, రవి,వెంకటేష్, భరత్, హర్ష, బాలు, తిరుపాల్‌రెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.



టిడిపి నుంచి వైసిపిలోకి చేరిన వారితో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

## సెమిస్టర్ ఫలితాలు విడుదల

అనంతపురం న్యూటౌన్, మార్చి 28 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల గత డిసెంబర్‌లో నిర్వహించిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాలను ప్రిన్సిపాల్ ఏసీఆర్ దివాకర్‌రెడ్డి గురువారం విడుదల చేశ్యారు. ఐదవ సెమిస్టర్‌లో 1261 మందికిగాను 862 మంది (68) శాతం ఉత్తీర్ణత సాధ ంచారు. ఆర్ట్స్‌లో 60శాతం, కామర్స్‌లో 74 శాతం, సైన్స్‌లో 71 శాతం ఉత్తీర్ణులయ్యారు. అలాగే మూడవ సెమిస్టర్‌లో 855 మందికి గాను 449 మంది (53 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సెమిస్టర్‌లో 1028 మందికిగాను 657 మంది (64) విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ చలపతి, ప్రభాకర్‌రెడ్డి, ఫుల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఫలితాలను విడుదల చేస్తున్న దృశ్యం

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

రాప్తాడు, మార్చి 28 ప్రభాతవార్త





వివాహ కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యాలు

మండలంలోని పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వైవాహిక జీవితం సంతోషంగా గడపాలని కోరుకున్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలేతకుండా చర్యలు చేపట్టాలి

### పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఎంపిడిఓ వై.పుల్లయ్య.

అనంతపురం రూరల్, మార్చి28ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని గ్రామాల్లో వేసవిలో తాగునీటి సమస్యతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలేత కుండా ప్రతి పంచాయితీ కార్య దర్శి తగిన చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ వై.పుల్లయ్య తెలియ జేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రూరల్ మండలంలోని పంచాయితీ కార్యదర్శులతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి అంజినేయులుతో కలసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి వేసవి కాలంలో తాగునీటీ సమస్య ఏర్పాడ కుండా ఏవిధమైన చర్యలు తీసుకోవాలో అనే విషయాలపై కార్యదర్శులకు సూచనలు,సలహాలు చేశారు. ఈ వేసవి కాలం మొత్తం గ్రామాల్లో ఎటువంటీ తాగునీటీ సమస్య తలేతకుండా ప్రతి కార్యదర్శి జాగ్రత్తగా చర్యలు తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఎక్కడైన బోరులో నీరు రాకపోతే ఆ విషయాలను ప్రతి కార్యదర్శి మా దృష్టికి తీసుకరావలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులుముత్యాలరెడ్డి,మహేశ్వరరెడ్డి,రామకృష్ణ,హిదయతుల్లా,అశోక్‌బాబు,మహమ్మద్‌రఫి,సర్దార్‌వలి,నరసింహారెడ్డి,మల్లికార్జురెడ్డి,గ్రేడ్5 పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్న ఎంపిడిఓ వై.పుల్లయ్య.

## చిన్నంపల్లి నుంచి ప్రజాగళం సభకు తరాలివెళ్ళిన నాయకులు

అనంతపురం రూరల్, మార్చి 28 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గం కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజాగళం సభ కార్యక్రమానికి అనంత రూరల్ మండలం చిన్నంపల్లి నుంచి పెద్ద ఎత్తు హాజరు కావాలని మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ,యువ నాయకుడు పరిటాల శ్రీరాం పిలుపుని వ్వడంతో వారి పిలుపు మేరకు చిన్నంపల్లి పంచాయితీ గ్రామ సర్పంచ్ ఎం.శివ శంకర్ ఆధ్వర్యంలో గ్రామ కన్వీనర్ మలపాటీ రాము, నాయకుడు అర్జునప్ప,టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజాగళం సభకు తరాలివెళ్ళి ఆ సభను విజయవంతం చేశారు.



చిన్నంపల్లి నుంచి ప్రజాగళం సభకు తరాలివెళ్ళుతున్న నాయకులు,కార్యకర్తలు.

## ఘనంగా సాకే శైలజానాథ్ జన్మదిన వేడుకలు

### - కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు

అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త ప్రతినిధి

జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్ 62వ జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులతో జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ఎస్.దాదాగాంధీ పార్టీ జిల్లా ఉ పాధ్యక్షులు కాపు గాజుల వాసు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో డాక్టర్ సాకే శైలజానాథ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ శైలజానాథ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి విద్యాశాఖ మంత్రిగా అనంతపురం జిల్లా సర్వశిక్ష అభియాన్ కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్స్ అదే విధంగా శింగనమల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుపుతూ రహదారులు వంతెనలు పూతలేరు బ్రిడ్జి నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బాలుర, బాలికల హాస్టల్ నిర్మాణాలు అనంతపురం జిల్లా ప్రతి నియోకవర్గంలో స్కూల్స్, కొత్త భవ నాలు ఆట వస్తువులు పిల్లలకు కూర్చోవడానికి టేబుల్స్ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం యూపిఏ గవర్నమెంట్ సర్వశిక్ష అభియాన్ ప్రతి పేద పిల్లవాడు చదువుకోవాలని చదువుతోపాటు మధ్యాహ్న భోజనం పథకం ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం జరిగినాయి. ఆనాటి విద్యాశాఖ మంత్రి మన అనంతపురం జిల్లా వాసి ఉండడం వలన మన నియోజకవర్గానికి మన జిల్లాకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఉరవ కొండ ఇన్‌చార్జ్ రవి కృప రామా నాయుడు, ఓబిసి జిల్లా చైర్మన్ రాంచరణ్ యాదవ్, నగర మైనార్టీ అధ్య క్షులు హెచ్ శర్మాస్‌వలి, జిల్లా సెక్రెటరీ ఓబులేసు, అబ్బాస్, సో నీ, శీన బుక్కరాయ సముద్రం మండల కన్వీనర్ బికె.సురేష్, ఎస్సీ సెల్ నాయకులు అంజి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మురళీ తదితర నాయకులు, కార్యకర్తలు జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్నారు.



కేక్ కట్‌చేసి తినిపించుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

## మృతుని కుటుంబానికి తోటి కార్మికులు రూ.96వేలు సహాయం - అభినందించిన కమిషనర్ మేఘస్వరూప్



మృతుని భార్యకు ఆర్థిక సహాయం అందజేస్తున్న కమిషనర్, కార్మిక నాయకులు

అనంతపురం, మార్చి28 ప్రభాతవార్త

నగరపాలక సంస్థలో ఔట్‌సో ర్సింగ్ కార్మికుడిగా విధులు నిర్వ ర్తిస్తూ ఎట్టి కుల్లాయప్ప అనారో గ్యంతో మృతి చెందడంతో తోటి కార్మికులు రూ.96వేలు సహా యం ఆ కుటుంబానికి కమిష నర్ వై.మేఘ స్వరూప్ చేతుల మీదుగా అందజేశారు. గురువా రం కమిషనర్ ఛాంబర్‌లో ఆ మొత్తాన్ని మృతుని భార్యకు కమిషనర్ ద్వారా అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉంటూ ఒక్కొక్కరు రూ.400 చొప్పున వేతనం ఇచ్చి తోటి కార్మిక కుటుంబానికి చేయూత న్విడం అభి నందనీ యమన్నారు. ఐదవ సర్కిల్ పనిచేస్తూ మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో చేపట్టగా నగర కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎటిఎం నాగరాజు, నాగభూషణం, రెగ్యులర్ ఉద్యోగుల సంఘం నగర అధ్యక్ష, కార్యదర్శులు ముత్తరాజు, ఎం.నల్లప్ప, నగర అ ధ్యక్షులు బండారు స్వామి, ట్రెజరర్ లక్ష్మీనరసమమ, ఇంజనీరింగ్ విభాగం నాయకులు మల్లి, రాయుడు ముళి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### -ఆర్డీఓ గ్రంధి వెంకటేష్ హెచ్చరిక



రేషన్‌డీలర్లు, ఎండియు ఆపరేటర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ

అనంతపురం, మార్చి28 ప్రభాతవార్త

ఎన్నికల నిబంధనలు ఉల్లం ఘిస్తే శాఖాపరమైన కఠిన చర్య లు తప్పవని ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి గ్రంధి వెంకటేష్ హెచ్చరించారు. గురువారం ఆయన ఎండియూ ఆపరేటర్లు, ఎఫ్‌పి షాప్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌షాపులు, ఎండియు యూనిట్లు, రేషన్ రవాణా వాహనాలు, ఐదు, పది కేజీల బ్యాగులపై ఎటువంటి రాజకీ య నేతల ఫోటోలు కానీ, నవరత్నాల గుర్తులు వంటివి ఉండకూడదన్నారు. అలాగే ఎవరైనా రాజకీయ పరమైన సమా వేశాలకు, ర్యాలీలకు, ప్రచారాలకు వెళ్లితే తక్షణం సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఈఆర్ఓ శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**In the Court of the Prl. Senior Civil Judge, ANANTAPURAMU**
**I.A.308/2023,I.A.99/2022 in O.S.No: 132/1985**

**Between** :
1) V.Sankara Rao (died) by L.R.s
2) V.Raghu 3) V.Nirmala Bai
...Petitioners
and
V.Mohan Rao and Others
...Respondents

**NOTICE TO RESPONDENT NO: 15&16**
R15) V.Satish S/o Late V.Gundu Rao
R16) V.Shwetha D/o Late V.Gundu Rao
Both are R/at D/No: 23-307, Bhavani Nagar, Tadipatri Road, Anantapuramu.
పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తము 16/04/2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గాని, లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**M.Ramu,** Advocate, Anantapuramu. Cell :9441241322


## పెన్నానది బ్రిడ్జికింద కుళ్లిపోయి ఎముకలు తేలిన మృతదేహం లభ్యం

### - గుండ్లకొండ కురుబ పల్లె లక్ష్మన్నగా గుర్తింపు

పామిడి, మార్చి 28 ప్రభాతవార్త

పామిడి జాతీయరహదారి పెన్నానది బ్రిడ్జికింద కుళ్లిపోయి ఎముకలు తేలిన మృతదేహాన్ని కర్నూలు జిల్లా దేవనకొండ మండలం గుండ్లకొండకు చెందిన కురువ పల్లె లక్ష్మన్న(54)గా పోలీసులు గురువారం గుర్తించారు. మృతదేహం లభ్యమైన ప్రదేశానికి గుంపులు గుంపులుగా చేరుకున్న గుండ్ల కొండ గ్రామస్థులు మాట్లాడుతూ కురువ పల్లె లక్ష్మన్నకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారన్నారు. కురువ పల్లె లక్ష్మన్న గత నెలలో అదృశ్యమై ఈరోజు ఇక్కడ శవమై తేలాడని అదికూడా మృతదేహం కుల్లిపోయి ఎముకలు తేలటం బాధాకరం అని వాపోయారు. కుటుంబ కళహాలు, వివాహేతర సంబందం, డబ్బు వ్యవహారమే కురువ పల్లె లక్ష్మన్న మృతికి కారణం అని తెలియజేశారు. గత నెల 18న రాత్రి కురువ పల్లె లక్ష్మన్నను తామే హతమార్చి పామిడి జాతీయరహదారి పెన్నానది బ్రిడ్జికింద సంజీవరెడ్డి కాలువలో పడేసినట్లు అతని బార్య పద్మావతి, కుమారుడు వెంకటేష్, బుడ్డ మల్లయ్యలు దేవనకొండ పోలీసుల విచారణలో బహిర్గతం చేయటంతో కేసు నమోదు చేసుకుని విచారణలో బాగంగా ఇక్కడికి వచ్చిన దేవనకొండ సిఐ శ్రీనివాసులు స్థానిక సిఐ రాజశేఖర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది సహకారంతో కుల్లిపోయి ఎముకలు తేలిన కురువ పల్లె లక్ష్మన్న మృతదేహాన్ని గుర్తించి పంచనామ చేపట్టారు.



కురువ పల్లె లక్ష్మన్న మృతదేహం.

## రేప ఎలిపి ఎండ్లైన్ టెస్ట్

అనంతపురం న్యూటౌన్, మార్చి 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు ఉ త్తర్వుల మేరకు ఎస్ఐపి ఎండ్ లైన్ టెస్ట్‌ను మార్చి 30వ తేది నిర్వహించాలని డిఇఓ బి.వర లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో ఎంఈఓలను ఆదేశించారు. రాష్ట్ర కార్యాలయం నుంచి పంపిన ప్రశ్నపత్రాలను ఉపయోగించి 6, 7, 8 తరగతులకు తెలుగు, ఇంగ్లీష్, మ్యా థ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టుల లో అన్ని రకాల ప్రభుత్వ మేనేజ్‌మెంట్ స్కూల్స్‌లో సంబంధిత సబ్జెక్టు టీచర్లు పరీక్ష నిర్వహించి రికార్డుల ను నమోదు చేయాలన్నారు. ఐఎస్‌బిలు, స్మార్ట్ టివిలు ఉన్న పాఠశాలల్లో ప్రశ్నాపత్రాన్ని డిజిటల్ రూపంలో చూయించి పరీక్ష రాయించాలన్నారు. మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతి పాఠశాలలోనూ పరీక్ష నిర్వ హించేలా చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యం వహించకుండా, పరీక్ష నిర్వహించాలని ఆదేశించారు.


**In the Court of the Prl. Senior Civil Judge, ANANTAPURAMU**
**I.A.No:99/2022 in O.S.No: 132/1985**

**Between** :
1) V.Sankara Rao (died) by L.R.s
2) V.Raghu 3) V.Nirmala Bai
...Petitioners
and
V.Mohan Rao and Others
...Respondents

**NOTICE TO RESPONDENT NO: 7,9,12&14**
R7) V.Saraswathi W/o Late V.Chinnu Rao
R9) V.Babu Rajendra Prasad S/o Late V.Chinnu Rao
R12) V.Shashikala D/o Late V.Chinnu Rao
R14) V.C.P.Renuka W/o C.P.Maruthi Prasad
All are Resident at D/No: 11-20, Main Bazar, Rayadurg, Anantapuramu Dist.
పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తము 16/04/2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గాని, లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
**M.Ramu,** Advocate, Anantapuramu. Cell :9441241322


## సిండికేట్‌నగర్ నుంచి ప్రజాగళం సభకు తరాలివెళ్ళిన నాయకులు

అనంతపురం రూరల్, మార్చి28 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గం కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజాగళం సభ కార్యక్రమానికి అనంత రూరల్ మండలం సిండికేట్ నగర్ నుంచి పెద్ద ఎత్తు హాజరు కావాలని మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ,యువ నాయకుడు పరిటాల శ్రీరాం పిలుపునివ్వడంతో వారి పిలుపు మేరకు రాచానపల్లి పంచాయితీలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజాగళం సభకు తరాలివెళ్ళి ఆ సభను విజయవంతం చేశారు.



ప్రజాగళం సభకు తరాలివెళ్ళుతున్న టిడిపి నాయకులు,కార్యకర్తలు

## ప్రజా గళంకు పెద్ద ఎత్తున తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



చంద్రబాబు రోడ్‌షోకి బయల్దేరిన తెలుగు తమ్ముళ్లు

శింగనమల, మార్చి 28 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మండల ంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రజా గళం బహిరంగ సభకు శింగనమల మండలం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. శింగనమల గ్రామ పంచాయితీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సి.వెంకటేష్, ఎం.ఆది నారాయణ, బోయ సత్యనారాయణ, కాయల సురేష్ యాదవ్, ముంతా వెం కటేష్, కురాకు రాముడు, మిట్టా పవన్, బెస్త శంకర్, రాజాబాబు, శంకర్, గౌస్, చిన్న ఎరిస్వామి, నరేష్, విజయ్, బాలకృష్ణ, గంటా నారాయణ స్వా మి, ఎరిస్వామి, జడేజా, కాయల ఆదినారాయణ తదితరులు తరలి వెళ్లారు.

## చంద్రబాబును కలిసిన దండు శ్రీనివాసులు

శింగనమల, మార్చి 28 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని బుక్క రాయ సముద్రం మండల ంలో గురువారం నిర్వహించిన ప్రజా గళం కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనతోపాటే బహిరంగ సభలో పాల్గొన్నారు.



చంద్రబాబుతో దండు శ్రీనివాసులు

## చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం పలికిన వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, మార్చి 28 ప్రభాతవార్త



మాజీ మంత్రికి స్వాగతం పలుకుతున్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అరాచక వైసీపీ ప్రభుత్వ అంతానికి శ్రీకారం చుట్టేందుకు అనంతపురం పార్లమెంట్ పరిధి లో రాప్తాడు, శింగనమల, కదిరి నియోకవర్గాలలో ప్రజాగళం సభకు హాజరవుతున్న తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు ప్రసన్నాయనపల్లె హెలీప్యాడ్ వద్ద అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఘన స్వాగతం పలికారు. గురు వారం అనంతపురం అర్బన్ నాయకులు, కార్య కర్తలు 200 వాహనాలతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును స్వాగతం పలకడానికి విచ్చేసి, ఆయనకు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కాన్వాయ్ వెంట బయల్దేరి రాప్తాడు సభలో పాల్గొన్నారు. తిరిగి చంద్రబాబు కదిరి వెళ్లే సమయంలో హెలీప్యాడ్‌లో మరో సారి కలిశారు. కార్యక్రమంలో అర్బన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సంసిద్ధంగా ఉండండి

### - జాయింట్ కలెక్టర్

కూడేరు, మార్చి 28 ప్రభాతవార్త

స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఎన్నికల సంసిద్ధతపై కూడేరు మండల సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, మండల స్థాయి అధికారులతో జెసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో సెక్టర్ ఆఫీసర్లకు రూట్ ఆఫీసర్లకు వారివారి పో లింగ్ బూత్‌లపై, రూట్ మ్యాప్‌లపై ఉ న్న అవగాహనను అడిగి తెలుసుకున్నారు. సమావేశం అనంతరం కూడేరు మండలంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి చెక్ పోస్టును తనిఖీ చేశారు. కార్యక్రమంలో కూడేరు, ఉరవకొండ, విడపనకల్లు, బెలుగుప్ప, వజ్రకరూరు, తహశీల్దారు ఎంపిడిఓలు, కూడేరు పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ శివశంకర్ మండల సెక్టార్ అధికారులు రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం



ఎస్ఎస్‌టి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేస్తున్న దృశ్యం

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై మాన్యువల్ అధ్యాయం-2 సూచనలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 28 ప్రభాతవార్త

జరగనున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా, మోడల్ ప్రవర్తనా నియమావళిపై మాన్యువల్ అధ్యాయం-2 ప్రకారం.. ఓటర్లను పొందడం కోసం కుల లేదా మతపరమైన భావాలకు విజ్ఞప్తి చేయరాదు, మసీదులు, చర్చిలు, దేవాలయాలు లేదా ఇతర ప్రార్థనా స్థలాలను ఎన్నికల ప్రచార వేదికగా ఉప యోగించరాదు. ఎన్నికల ప్రచార వేదికగా మసీదులు, చర్చిలు, దేవాలయాలు, లేదా ఇతర ప్రార్థనా స్థలాలను ఓ టర్లను పొందడం, ఉపయోగించడం కోసం కుల లేదా మతపరమైన భావాలను అప్పీల్ చేయడం అవినీతి పద్ధతి, సెక్షన్ 123(3), సెక్షన్ 125 ప్రకారం ఎన్నికల నేరం. పీపుల్ యాక్ట్ 1951, వరుసగా..కాబట్టి జిల్లాలోని సంబంధిత మత సంస్థానాధిపతులందరూ, ప్రభుత్వ ఖాజీలు సూచనలను పాటించాలని ఉమ్మడి అనంతపురం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి జి.రామసుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



జి.రామసుబ్బారెడ్డి

## చంద్రబాబునాయుడుతో మాట్లాడిన జెసి అస్మిత్‌రెడ్డి



చంద్రబాబునాయుడుతో మాట్లాడుతున్న జెసి అస్మిత్‌రెడ్డి

అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా గురువారం నగరంలోని ఆర్‌డిటి స్టేడియంలో చంద్రబాబునాయుడుని తాడిపత్రి నియోజ కవర్గ టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డి కలిసి పలు రాజకీయ అంశాలపై చర్చించారు.

## రూరల్ క్షేత్రంలో శ్రీరాములు ప్రచార ఆర్భాటం

బళ్లారి, మార్చి28, ప్రభాతవార్త; బళ్లారి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బి.శ్రీరాములు తన ప్రచారాన్ని ఆర్భాటంగా ప్రారంభించారు. బీజేపీ అభ్యర్థిగా ప్రకటన వెలువడగానే లోక్‌సభ క్షేత్రంలోని రెండు, మూడు తాలూకాల్లో తొలి దఫా పర్యటన చేపట్టిన శ్రీరాములకు వెళ్లిన ప్రతిచోట ప్రజల నుంచి స్పందన లభించింది. బుధవారంనాడు మొదటిసారిగా బళ్లారి రూరల్ క్షేత్రంలో తన ప్రచారాన్ని ప్రారంభించిన శ్రీరాములు తాలూకాలోని హలకుంది గ్రామంలో సంచరిస్తూ ప్రజలను కలిసి ముచ్చటిస్తూ ఈసారి తనకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ఏప్రిల్‌లో జరిగిన విధానసభ ఎన్నికల్లో హలకుంది గ్రామానికి వచ్చి గ్రామంలోని ముఖద్వారం వద్ద నిలబడి ప్రచారాన్ని ప్రారంభించానని, ఆ సమయంలో మీరందరూ చూపిన అభిమానం మర్చిపోలేనని, వివిధ కారణాల వల్ల తాను ఓటమి చెందినా హలకుందిలో తనను సొంతబిడ్డగా ప్రజలు చూసుకున్నారని, అందుకే ఈ గ్రామంలో తనకు అధికంగా ఓట్లు వేశారని, లోక్‌సభ ఎన్నికల్లోనూ తనకు ఓట్లు వేసి గెలిపించాలని చెప్పడంతో గ్రామస్తులు చప్పట్లు కొడుతూ ఈసారి ఓటు వేస్తామని హామీ ఇవ్వడం కనిపించింది. బహిరంగ సభలో ప్రసంగించిన మంత్రి శ్రీరాములు దేశ ప్రధాని నరేంద్రమోదీ, మాజీ సీఎం యడియూరప్ప ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి తీరాలి అని తనకు బళ్లారి అభ్యర్థిగా ప్రకటించారని, కావునా తనను గ్రామ ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించాలని మరొకసారి విజ్ఞప్తి చేశారు.

**ఈ మధ్యకాలంలో తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న సీక్వెల్ అంటే టిల్లు స్క్వేర్ అని చెప్పవచ్చు.. స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటించిన డీజే టిల్లు ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. ఈచిత్రం యువత, సినీప్రియుల్లో కల్ట్ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది.. దీంతో ఈచిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న టిల్లు స్క్వేర్.. పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రానికి సిద్ధ జొన్నలగడడ కథనం, సంభాషణలు అందించారు.. మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు.. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది.. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. ఈనెల 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరో సిద్దు జొన్నలగడ్డ గురువారం మీడియాతో మాట్లాడారు.**

# థియేటర్లలో నవ్వులు పూయిస్తుంది..



**డీజే టిల్లు లాంటి భారీ విజయానికి సీక్వెల్‌గా వస్తున్న సినిమా కదా... ఏమైనా ఒత్తిడి ఉందా?**

డీజే టిల్లు సమయంలో ప్రేక్షకుల్లో అంచనాల్లేవు.. హీరో పాత్ర ఎలా ఉంటుంది అనేది ముందు తెలీదు.. అందుకే ఆ పాత్రను చూసి ప్రేక్షకులు సర్‌ప్రైజ్ అయ్యారు. ఇపుడు అదే పాత్రతో మరోసారి మ్యాజిక్ చేయాల్సి రావటంతో కాస్త ఒత్తిడి సహజం.. అయితే ఒత్తిడిని జయించి మెరుగైన అవుట్‌పుట్‌ను అందించటానికి కృషిచేశాం.

**ఈ సీక్వెల్ పాత్రకి కొనసాగింపుగా ఉంటుందా? లేక కథకు కొనసాగింపుగా ఉంటుందా?**

రెండింటికీ కొనసాగింపుగా ఉంటుంది.. పాత్ర కొనసాగింపు పూర్తిస్థాయిలో ఉంటుంది. కథ కొనసాగింపు కూడ కొంత ఉంటుంది కానీ.. అది పాత కథను గుర్తుచేస్తూ కొత్త అనుభూతిని ఇస్తుంది.. టిల్లు పాత్ర కూడ సీక్వెల్‌లో ఇంకా ఎక్కువ ఎనర్జిటిక్‌గా ఉంటుంది.. ఎందుకంటే ఈసారి ఇంకా పెత్త సమస్యలో ఇరుక్కుంటాడు.. ఆ సమస్య ఏంటి అనేది ఇపుడు చెప్పను.. థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేస్తారు.. చాలా సర్‌ప్రైజ్‌లు, షాక్‌లు ఉంటాయి.. సినిమా అంతా నవ్వుకుంటూనే ఉంటారు. టిల్లు ఎక్కడా నవ్వడు.. కానీ అందరినీ ఫుల్‌గా నవ్విస్తాడు.

**మీకు అనుపమ లాంటి స్టార్ హీరోయిన్ తోడయ్యారు?**

కథలో ఏ పాత్రకు ఉండాల్సిన ప్రాధాన్యత ఆ పాత్రకు ఉంటుంది.. డీజే టిల్లులో కూడా హీరో, హీరోయిన్ రెండు పాత్రలకు ప్రాధాన్యత ఉంటుంది. ఇపుడు టిల్లు స్క్వేర్ కూడ అలాగే ఉంటుంది. హీరో పాత్ర లేకపోతే హీరోయిన్ పాత్ర పండదు..హీరోయిన్ పాత్ర లేకపోతే హీరో పాత్ర ఉండదు.

**త్రివిక్రమ్ ఏమైనా సూచనలు చేశారా?**

ఆయనకు సినిమాల్లో ఎంతో అనుభవం ఉంది.. అలాగే ఎన్నో పుస్తకాలూ చదివిన నాలెడ్జ్.. ఆయన లా నాలెడ్జ్ సంపాదించటం అంత తేలికైన విషయం కాదు. త్రివిక్రమ్‌గారి సలహాలు, సూచనలు కచ్చితంగా సినిమాకు హెల్ప్ అవుతాయి. అయితే ఆయన ఎపుడూ కథలో మార్పులు చెప్పలేదు. ఈ భాగం ఇంకా మెరుగ్గా రాస్తే బాగుంటుంది వంటి సలహాలు ఇచ్చేవారు.

**పార్ట్ 3 కూడా ఉంటుందా?**

సీక్వెల్ అనుకున్నపుడు లక్కీగా ఒక మంచి కథ తట్టింది.. అలాగే పార్ట్3కి కూడా జరుగుతుందేమో చూడాలి.. రెండు మూడు ఐడియాస్ ఉన్నాయి. చూడాలి ఏమవుతుందో. అయితే టిల్లు-3 కంటే ముందుగా మరో విభిన్న కథ రాసే ఆలోచనలో ఉన్నాను. ప్రస్తుతం నా దృష్టి అంతా టిల్లు స్క్వేర్ పైనే ఉంది.

**అసలు డీజే టిల్లు పాత్ర ఎలా పుట్టింది?**

టిల్లు పాత్ర నా ఆలోచనలు, నేను చూసిన అనుభవాల నుంచి పుట్టింది. టిల్లుకి, నాకు ఒక్కటే తేడా.. టిల్లు తన మనసులో ఉన్నవన్నీ బయటకు అంటాడు. నేను మనసులో అనుకుంటాను అంతే తేడా.

# 'సముద్రుడు' ట్రైలర్



శ్రీ రత్న ప్రొడక్షన్స్ పతాకంపై రమాకాంత్,అవంతిక, భానుశ్రీ హీరో హీరోయిన్లుగా నగేష్‌న నారదాసి దర్శకత్వంలో బదావత్ కిషన్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ సముద్రుడు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈ నేపథ్యంలో గురువారం ఫిల్మ్‌ఛాంబర్‌లో చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. తలకోన ప్రొడ్యూసర్ శ్రీధర్‌రెడ్డి, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, దర్శకులు సముద్ర, ప్రముఖ నిర్మాతలు రామ సత్య నారాయణ, ముత్యాల రాందాస్, పీపుల్ మీడియా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కాసుల శ్రీధర్, చిత్రకో ప్రొడ్యూసర్స్ జ్ఞానేశ్వర్, పసోములు, చిత్ర నిర్మాత కీర్తన తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు నగేష్ మాట్లాడుతూ, మత్స్యకారుల జీవితాలన ప్రతిభింబిస్తూ రూపొందించిన చిత్రమన్నారు. సముద్రమే వారి జీవనాధారం అని..వారి మనోవేదన ఈచిత్రం అన్నారు. హీరో రమాకాంత్ మాట్లాడుతూ, ట్రైలర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు.




# సమ్మర్ మొత్తం ఎంజాయ్ చేస్తారు..

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ మూసాపేటలోని శ్రీరాములు థియేటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు పరశురామ్ పెట్ల పాల్గొన్నారు.. ప్రేక్షకుల సందడి మధ్య ఫ్యామిలీ స్టార్ సినిమా ట్రైలర్ విడుదల చేశారు.. దర్శకుడు పరశురామ్ పెట్ల మాట్లాడుతూ, ఈసినిమా గురించి నేను ఒక్కటే చెప్పాలనుకుంటున్నానని, ఈసినిమాను హీరో విజయ్ దేవర కొండ, హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌న ప్రతి తెలుగుప్రేక్షకుడు , ప్రతి తెలుగు కుటుంబం కొన్నేళ్లపాటు గుర్తుంచుకుంటారని అన్నారు. ఈసినిమాను ఏప్రిల్ 5న థియేటర్స్‌లో హాయిగా చూడండి అని అన్నారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ఫ్యామిలీ స్టార్ సినిమా గురంచి ఈ మధ్య చిన్న హింట్ ఇచ్చానని, తన కుటుంబాన్ని పైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించే ప్రతి వ్యక్తి ఫ్యామిలీ స్టార్ అని చెప్పటమే ఈ సినిమా కథాంశం అని అన్నారు. మీలోనూ ఫ్యామిలీ స్టార్స్ ఉంటారని చెప్పారు. ఈ సమ్మర్‌లో ఈ సినిమా ఆకట్టుకుంటుందన్నారు.. 21 ఏళ్ల కిందట ఏప్రిల్ 5న దిల్ సినిమాతో నేను నిర్మాతగా దిల్‌రాజుగా మారానని, ఇపుడు 21 ఏళ్ల తర్వాత అదే రోజున ఫ్యామిలీ స్టార్ సినిమా రిలీజ్ అవుతుందన్నారు.. అందరినీ ఫుల్‌గా ఎంటర్‌టైన్ చేస్తుందని తెలిపారు..



ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు.. వాసు వర్మ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఏప్రిల్ 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




# శర్వానంద్ 'మనమే'.. పాట



ప్రామిసింగ్ హీరో శర్వానంద్ ల్యాండ్ మార్క్ 35వ చిత్రం 'మనమే'. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో క్యూరియాసిటీని పెంచేసింది.. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కృతి ప్రసాద్, ఫణి వర్మ, ఎగ్జిక్యూటివ్ నిర్మా తలు. ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మేకర్స్ ఫస్ట్ సింగిల్, ఇక నా మాట.ను విడుదల చేయటం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. కంపోజర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ రీసెంట్ అల్బమ్స్ ఖుషి, హాయ్ నాన్న బ్లాక్‌బస్టర్లుగా కావటంతో టాప్ ఫామ్‌లో ఉన్నారు. లండన్‌లోని అందమైన లొకేషన్స్‌లో విష్ణు శర్మ, జ్ఞాన శేఖర్ విఎస్ లావిష్‌గా చిత్రీకరించారు.. శర్వానంద్ గ్రేస్‌ఫుల్,స్టైలిష్ మూవ్‌లు చూడటానికి ట్రీట్‌గా ఉన్నాయి. యూనిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రంలో చైల్డ్ ఆర్టిస్టు విక్రమ్ ఆదిత్య కూడ కీలకపాత్రలోనటిస్తున్నాడు. త్వరలోనే ఈసినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు.

# 'శశివదనే' నుంచి సాంగ్



గోదారి అటు వైపో... నాదారి ఇటు వైపో.. అంటూ అమ్మాయిని చూసి మన హీరో పాట పాడేస్తున్నాడు.. మనసు పడ్డ అమ్మాయి కన్పించకపోతే అబ్బాయి మనసు ఎలా ప్రశ్నలతో నిండిపోతుందో.. ఈ పాట వింటే అర్థమవుతుంది.. అమ్మాయి కోసం వెతికే అబ్బాయి అన్వేషణ తెలుసుకోవాలంటే శశివదనే సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్... రక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్ జంటగా నటిస్తున్న ఈచిత్రం గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ , అభిలాష్ రెడ్డి గోదల నిర్మిస్తున్నా రు.. గోదావరి నేపథ్యలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.. ఈసినిమాకు సాయిమోహన్ ఉబ్బర దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 19న ఈచిత్రాన్ని భారీఎత్తున విడుదల చేస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి గోదారి అటు వైపో.. పాటను మేకర్స్ విడుదల చేశారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తూ పాడిన ఈ పాటను కిట్టు విస్సా ప్రగడ రాశారు.. శరవణన్ వాసుదేవన్ సంగీతం అందిస్తున్న ఈచిత్రానికి అనుదీప్ దేవ్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు.

# ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గదు

యువ హీరో సిద్దు జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం టిల్లు స్క్వేర్.. గతంలో వచ్చిన డీజే టిల్లుకు ఇది సీక్వెన్స్ అనే విషయం తెలిసిందే. ఈచిత్రం మార్చి 29 ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా యూనిట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, బాబీ కొల్లి, బొమ్మరిల్లు భాస్కర్,. వెంకీ అట్లూరి, నీరజ కోన తదితరులు హాజరయ్యారు.. హీరో సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ, ఈచిత్రానికి మంచి టీం దొరికిందని అన్నారు., ఈజర్నీలో అందరం మంచి స్నేహితుల మయ్యామని తెలిపారు. ఈసినిమా అన్ని పాత్రాలు చాలా బాగుంటాయని ప్రేక్షకులందరూ ఎంజాయ్ చేసేలా ఉంటాయన్నారు. డీజే టిల్లు అనేది యువతను దృష్టిలో పెట్టుకుని తీసిన సినిమా అని, కానీ సినిమా విడుదలైన తర్వాత కుటుంబ ప్రేక్షకులు అందునా ముఖ్యంగా మహిళలకు , చిన్నపిల్లలు టిల్లు పాత్ర బాగా నచ్చటం మమ్మల్ని ఆశ్చర్యపరిచిందని అన్నారు. ఈసినిమా



లో చాలా సర్‌ప్రైజ్‌లు ఉంటాయని అన్నారు. మా నిర్మాత నాగవంశీగారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. మాకు పూర్తి స్వేచ్ఛనిచ్చి, ఖర్చు విషయంలో ఏమాత్రం వెనుకాడకుండా ఈచిత్రాన్ని నిర్మించారని అన్నారు. మాకుఅండగా నిలిచిన చినబాబు, త్రివిక్రమ్ గార్లకు చాలా చాలా థాంక్స్ అని అన్నారు. చిత్ర దర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నానని, కచ్చితంగా ఈచిత్రం మీకు నచ్చుతుందని తెలిపారు. అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు, పెద్దలకు ధన్యవాదాలు అని, సిద్దుతో ఈ రెండేళ్ల జర్నీని ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపారు. కార్యక్రమలో ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి,బాబీ కొల్లి, బొమ్మరిల్లు భాస్కర్, వెంకీ అట్లూరి, నీరజ కోన తదితరులు యూనిట్‌ను అభినందిస్తూ ఈ చిత్రం పెద్ద సక్సెస్ అందుకోవాలని ఆశీర్వదించారు.

# నూతన నిర్మాణ సంస్థ శివమ్ మీడియా ప్రారంభం



టాలీవుడ్‌లో నూతన నిర్మాణ సంస్థ శివమ్ మీడియా పేరుతో ప్రారంభ మైంది.. సీనియర్ జర్నలిస్టు శివ మల్లాల ఈ బ్యానర్ నిర్మాత.. గురువారం శివమ్ మీడియా లోగో, బ్యానర్‌ను ప్రముఖ నటుడు ఆలీ, నిర్మాత, దర్శకులు ప్రవీణా కడియాల, అనిల్ కడియాల చేతులమీదుగా బ్యానర్‌ను ప్రారంభించారు.. ఆలీ మాట్లా డుతూ, శివ నా తమ్ముడు లాంటి వాడని, గత 20ఏళ్లుగా వ్యక్తిగతంగా నాకు ఎంతో సన్నిహితుడు అని అన్నారు చిన్నస్థాయి నుంచి కెరీర్‌ను ప్రారంభించి, ఈ రోజున నిర్మాతగా తన బ్యానర్‌ను స్థాపించి ముందుకు వెళ్లటం ఆనందంగా ఉందన్నారు. అనిల్ కడియాల మాట్లాడుతూ, శివ మాల్లాల తొలి రోజుల్నుంచి మంచి ఫ్రెండ్ అని అన్నారు. ఈ బ్యానర్‌లో మంచి సినిమాలు తీసి విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో జ్ఞాపిక ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత ప్రవీణా కడియాల, శివమ్ మీడియా నిర్మాత శివ మల్లాల తదితరులు మాట్లాడారు.

# కన్నడ బ్లాక్‌బస్టర్ 'లవ్ మోక్టైల్ 2' తెలుగులో



కన్నడ బ్లాక్‌బస్టర్ నిర్మాత రచయిత దర్శకుడు హీరరో డార్లింగ్ కృష్ణ నటంచిన లవ్ మోక్టైల్ 2 మూవీ నుంచి 'ఎవరితో పయనం' సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈసినిమాకు నకుల్ అభయాస్కర్ సంగీతం అందించారు. గురుచరణ్ లిరిక్స్ రాశారు. యోగి సురేష్ అద్భుతంగా ఆలపించారు.. ఈ చిత్రంలో మిలిన నాగరాజ్, అమృత అయ్యంగర్, రచల్ డేవిడ్, నకుల్ అభయాస్కర్ ముఖ్యపాత్రలు పోషించారు. తను నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరిస్తూహీరోగా నటించిన లవ్ మోక్టైల్, లవ్ మోక్టైల్ 2 చిత్రాలతో కన్నడలో బ్లాక్‌బస్టర్ హిట్ సినిమాలుగా నిలిచాయి.. ఇపుడు ఈసినిమాను తెలుగులో కంచి కామాక్షి, కోల్కతా కాళీ క్రియేషన్స్ పతాకంపై ఎంవిఆర్ కృష్ణ నిర్మాతగా వ్యవహరిస్తూ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ, కన్నడలో బ్లాక్‌బస్టర్ అయిన ఈచిత్రాన్ని వేసవి శెలవుల్లో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని తెలిపారు. డార్లింగ్ కృష్ణ కన్నడలో బ్లాక్‌బస్టర్ హీరోగా మంచి సినిమాల్లో నటించారని అన్నారు. ఆయన దర్శకత్వం వహిస్తూ నటించిన ఈసినిమాకు సంబంధించిన పాటను విడుదల చేశామని, టీజర్, ట్రైలర్, రిలీజ్ డేట్ ప్రమోషన్ యాక్టివిటీస్‌తో గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తెలిపారు. మంచి సినిమాలను ఆదరించటంలో తెలుగు ప్రేక్షకులుఎపుడూ ముందుంటారని అన్నారు. ఈసినిమాను ఆదరించి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా

**నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్ జంటగా నటించిన చిత్రం కలియుగం పట్టణంలో... కొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈ మూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం రమాకాంత్‌రెడ్డి వహించారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి.మహేశ్వర్‌రెడ్డి, కాటం రమేష్‌లు నిర్మించిన ఈచిత్రం మార్చి 29న విడుదల కానుంది.. ఈ క్రమంలో హీరోయిన్ ఆయుషి పటేల్ మీడియాతో మాట్లాడారు..**

# లిప్‌లాక్‌లు వంటివి నచ్చవు..



**కలియుగం పట్టణంలో...సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది.. మల్టిపుల్ షేడ్స్ ఉంటాయి.. రెగ్యులర్ హీరోయిన్ పాత్ర లా ఉండదు. ఒక్కోసీన్‌లో ఒక్కోలా ప్రేక్షకులకు అన్పిస్తుంది.. నా పాత్రకు ఇంటర్వెల్‌లో ఒకలా, క్లైమాక్స్‌లో మరో ఒపీనియన్ వస్తుంది.

**ఈ చిత్రంలో అవకాశం ఎలా వచ్చింది?**

చిన్నతనం నుంచి నాకు సినిమాలంటే ఇష్టం... నేను పవన్‌కళ్యాణ్ గారి అభిమానిని.. ఆయనలానే ఎదగాలని అనుకునేదాన్ని.. ఈమూవీ నాకు ఓ మేనేజర్ వలన వచ్చింది. ఈమూవీ కోసం వర్క్‌షాప్‌లు చేశాం.. ఆ టైంలోనే హీరో విశ్వతో కలిసి ఎన్నో సీన్స్ గురించి చర్చించుకున్నాం..

**కడపలో షూటింగ్ చేయటం ఎలా అన్పించింది?**

కడపలో అందమైన లొకేషన్స్ చాలా ఉన్నాయి.. అక్కడి ప్రజలు ఎంతో సపోర్ట్ చేశారు..ఎంతో సరదాగా షూట్ చేశాం.. చాలా పార్ట్ అక్కడే షూట్ చేశాం.. కొంత మాత్రం హైదరబాద్‌లో షూట్ చేశాం.

**దర్శకుడు రమాకాంత్‌రెడ్డితో పనిచేయటం?**

రెండు గంటలకు పైగా నాకు కథనఉ నెరేట్ చేశారు.. ఆయనకు ఎంతో క్లారిటీ ఉంది.. మా దర్శకుడు ఎపుడూ కూడా కట్ చెప్పరు. కట్ చెబితే ఎండ్‌లో వచ్చే ఎక్స్‌ప్రెషన్స్ మిస్ అవుతారు అని కట్ చెప్పరు. మా దర్శకుడు ఎంతో సరదాగా షూటింగ్ చేశారు.. కత ఏం చెప్పారో.. అదే తీశారు. ఆర్ఆర్ వల్ల సినిమా మరోస్థాయికి వెళ్లింది.

**మీ తదుపరి చిత్రాల గురించి చెప్పండి?**

కలియుగం పట్టణంలో.. రిలీజ్ కాకముందే నాకు మూడు ప్రాజెక్టుల్లో అవకాశాలు వచ్చాయి.. లిప్‌లాక్, ఎక్స్‌పోజింగ్ వంటివి నాకు నచ్చదు. అందుకే చాలల సినిమాలు ఒప్పుకోలేదు.. నటనకు ప్రాధాన్యంఉన్న సినిమాలనే ఎంచుకుంటున్నాను.. డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఇండస్ట్రీలోకి రాలేదు. కొన్ని సినిమాలు చేసినా పర్లేదు.. మంచి చిత్రాలు చేయాలని అనుకుంటున్నాను.